



# విజయభాను

46 Years of Excellence విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, శుక్రవారం 02-06-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 216 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- ఏపీ కురుక్షేత్రంలో డీబీటీ.. డీపీటీ మధ్యే యుద్ధం
- 52 లక్షల మంది రైతన్నలకు రూ. 3923.21 కోట్ల రైతు భరోసా సాయం
- మన పథకాలు.. పనులను కాపీ కొట్టిన చంద్రబాబు
- కర్నూలు జిల్లా పత్తికొండలో నిధులు విడుదల చేసిన సీఎం జగన్





కర్నూలు జిల్లా, (విజయభాను న్యూస్) : పత్తికొండ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. ఆ రైతు పంట వేసే నాటి నుంచి కోత కోసే వరకు ఏ రకంగానూ ఇబ్బంది పడకూడదని అన్ని వసతులను రైతు భరోసా కేంద్రం రూపంలో సొంతూళ్లోనే ఏర్పాటు చేశాం. నాడు వ్యవసాయం దండగ అని చంద్రబాబు విమర్శిస్తే.. నేడు అదే రైతన్నను రాజుగా నిలిపి వ్యవసాయాన్ని పండగలా మార్చాం. విత్తనాలు మొదలు పంట కోతల అనంతరం ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడం వరకు మీ బిడ్డ ప్రభుత్వం రైతన్నల వెంటే ఉంటుంది. రైతన్నల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మీ బిడ్డ లక్ష్యం. మీ ప్రేమానురాగాలకు రెండు చేతులూ జోడించి నమస్కరిస్తున్నాను.. సీఎం జగన్ ఏపీ కురుక్షేత్రంలో డీపీటీ.. డీబీటీ మధ్య యుద్ధం జరుగుతుందని.. మీ బిడ్డ ప్రభుత్వంలో పేదలు.. రైతన్నలకు మంచి చేయాలని చేస్తుంటే, అది భరించలేని చంద్రబాబు కడుపుమంటతో ఆ నిధులను తన బినామీలకు దోచుకో.. పంచుకో.. తినుకో.. పాలసీలో పంచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు మన పథకాలు.. పనులను కాపీ కొడుతున్నారని.. వైఎస్సార్ సీపీ పథకాలన్నీ కలిపి టీడీపీ మేనిపెస్టో పేరుతో చంద్రబాబు పులిహోరా కలిపారని.. బిస్మిల్లాబాత్ చేశారని సీఎం జగన్ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. సీఎంగా పనిచేసినంత కాలం ప్రజలకు ఏం మంచి చేయలేక.. ఇప్పుడు పొత్తుల కోసం పాకులాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబుకు క్యారెక్టర్ ఒరిజినాలిటీ రెండూ లేవని సీఎం జగన్ విమర్శించారు. 1995లోనే సీఎం అయిన చంద్రబాబు నేటికీ ఒక్క ఛాన్స్ అని అడగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వైఎస్సార్ సీపీ మేనిపెస్టో సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు కష్టాలను తడిమి చూసి.. అదే ప్రజల గుండె చప్పుడుగా పుట్టిందని భావోద్వేగానికి లోనయ్యారు. కానీ చంద్రబాబు మెంటాలిటీ అది కాదని గెలిచే వరకు ప్రజలను బ్రతిమలడం గెలిచిన మేనిపెస్టోను చెత్తబుట్టలో పడేసి గెలిపించిన ప్రజలను వెన్నుపోటు పొవడమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ఐదో ఏడాది మొదటి విడత నిధుల విడుదల సందర్భంగా సీఎం జగన్ కర్నూలు జిల్లా పత్తికొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రూ. 5,500 పెట్టుబడి సాయాన్ని బటన్ నొక్కి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ రైతన్నకు సేవ చేసే ఈ అవకాశం ఇచ్చిన దేవుడికి సదా రుణపడి ఉంటాను. రైతన్న ఏక్కడా తరువాయి 2లో..

## సీబీఐ కోర్టులో వైఎస్ భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్!



హైదరాబాద్ (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు రోజుకొక మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఇప్పటికే ముందస్తు బెయిల్ మంజూరైంది ఈ క్రమంలో వివేకా హత్య కేసులో అరెస్టయిన ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి గురువారం సీబీఐ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల మే 16వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైల్లో ఉన్న భాస్కర్‌రెడ్డి బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. ఈ సందర్భంగా వైఎస్ భాస్కర్ రెడ్డి అరెస్టు సందర్భంగా సీబీఐ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక అంశాలు పేర్కొన్నారు. ఈ కేసులో కీలక సాక్షులను తరువాయి 2లో..

## హిట్ నుంచి సూపర్ హిట్‌కు..

### నేపాల్‌తో సంబంధాలపై ప్రధాని మోదీ



దిల్లీ: భారత్, నేపాల్‌ల మధ్య సంబంధాల ను హిమాలయాలంతా ఉన్నతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉంటామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. సరిహద్దు సమస్యలతోసహా అనేక అంశాల పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు. భారత పర్యటనకు వచ్చిన నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ 'ప్రచండ' గురువారం ప్రధాని మోదీ చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం 'హిట్' అయిందని, భవిష్యత్తులో దీన్ని 'సూపర్ హిట్' చేసే దిశగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వాణిజ్యం, రవాణా, పెట్టుబడులు, తరువాయి 2లో..

## ఏపీలో ఈ ఏడాది ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభం

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



గుంటూరు, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఈ ఏడాది ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని వెల్లడించారు. విజయనగరం, నంద్యాల , ఏలూరు, మచిలీపట్నం, రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్లు భర్తీ చేస్తామని, సెప్టెంబర్ ఒకటి నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని తెలిపారు. కొత్తగా తరువాయి 2లో..




## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లాలో హాజరుకానున్న 1283 మంది అభ్యర్థులు

### - డి.ఆర్.ఓ ఎస్.శ్రీనివాసమూర్తి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఈ నెల 3వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జిల్లాలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు గావించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుండి 10వ తేదీ వరకు (తేది 4-6-23 ఆధివారం మినహాయించి) మిగిలిన రోజుల్లో ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు (సింగిల్ సెషన్)ముగ్గురు లైజన్ అధికారుల పర్యవేక్షణలో ఆంధ్రాయూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ మూడు బ్లాకుల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు 1283మంది అభ్యర్థులు హాజరు అవుతారని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి రెండుగంటలు ముందుగా మాత్రమే పరీక్షా కేంద్రం తెరవబడుతుందని, అనంతరం పరీక్ష ప్రారంభమగు 10 నిమిషాలకు ముందు వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశ అనుమతి ఉంటుందని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, డిజిటల్ పరికరాలు వంటివి అనుమతించ బడవన్నారు. మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని విధిగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతీ ఒక్క పరీక్ష హాలులో గోడ గడియారం అమర్చాలన్నారు. పరీక్ష తరువాయి 2లో..

# తాగు నీటికి అంతరాయం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జివిఎంసి పైరిధిలో దిగువ తెలుపబడిన జోన్ల పరిధిలోని పలు ప్రాంతాలలో తాగు నీటి కి అంతరాయం కలుగునని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్ వేణుగోపాల్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. జివిఎంసి లోని టిఎస్ఆర్ ప్రాంగణంలో గల స్టోరేజ్ రిజర్వాయర్లను శుభ్రపరచుట నిమిత్తం తేది.03-06-2023న శనివారం ఉదయం 10.00 గంటల నుండి తేది.04-06-2023న శనివారం మద్యాహ్నం 1.00 గంట వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగునని, తేది.04-06-2023న మద్యాహ్నం 1.00 గంట నుండి తాగునీటి సరఫరా జరుగునని తెలిపారు. జోన్-2 పరిధిలోని 9, 10, 11వ వార్డులలోని మధురవాడ, పిఎం పాలెం, ఆరిలోవ సెక్టార్ 1 నుండి 12 వరకు, చినగదిలి, పెదగదిలి, విశాలాక్షి నగర్, రవీంద్ర నగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, ఎస్ ఐ జి నగర్, సుందర్ నగర్, విశాలాక్షి నగర్, డ్రైవర్స్ కాలనీ ఏరియాలు, జోన్-3 పరిధిలోని 12 నుండి 27 వార్డులలోని చిన్నవాల్తేర్, పెద్దవాల్తేర్, పాండురంగాపురం, రేశవానిపాలెం, పిఠాపురం కాలనీ, పీతలవానిపాలెం, శివాజీ పాలెం, మద్దెలపాలెం, చైతన్య నగర్, వినాయక నగర్, మంగాపురం కాలనీ, జాలారిపేట, ఆదర్శనగర్, వాసవానిపాలెం, ఎంవిపి సెక్టార్ 1 నుండి 12 వరకు, సీతంపేట ఏరియా, అక్కయ్యపాలెం ఏరియా, లలితనగర్, శ్రీనివాస్ నగర్, ఎన్జిఓఎస్ కాలనీ, చిన్నూరు, శ్రీనివాస్ నగర్, నందగిరి నగర్, నరసింహ నగర్, గణేష్ నగర్, నక్కవానిపాలెం, క్రాంతి నగర్, గాంధీనగర్, సింహాద్రిపురం, లక్ష్మీ నరసింహ నగర్, ఓల్డ్ వెంకోజి పాలెం, దుర్గా నగర్ ఏరియాలు, జోన్-4 పరిధిలోని 28 నుండి 39 వార్డులలోని వేలంపేట, టౌన్ మెయిన్ రోడ్, రంగిరీజు వీధి డౌన్, మంతావారి వీధి, సున్నపు వీధి, రెల్లి వీధి, జబ్బర్ తోట, చిలకపేట, అల్లిపురం ప్రధాన రహదారి, నేరెళ్ల కోనేరు రోడ్డు, అమ్మవారి వీధి, కుమ్మర వీధి, కొబ్బరి తోట, నేతాజీ నగర్, అంబేద్కర్ కాలనీ, జండా చెట్టు డౌన్, కలెక్టర్ ఆఫీస్ రోడ్డు, దండు బజార్, జాలారిపేట, సాలిపేట, కేజీహెచ్, డాబా గార్డెన్ ప్రధాన రహదారి, జగదాంబ జంక్షన్ రోడ్డు, నీలమ్మ వీధి ఏరియాలు, జోన్-5 పరిధిలోని 41 నుండి 44 వార్డులలోని రైల్వే న్యూ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జ్ఞానాపురం, బాబు కాలనీ, సిరుల వీధి, సెభాష్టియన్ కాలనీ, జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీ, సుబ్బలక్ష్మి నగర్, మ%శీ%తా వారి వీధి, తాటిచెట్ల పాలెం పోర్టు, పోస్టాఫీసు ఏరియా, అబిద్ నగర్, గొల్లల పాలెం, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, చెక్కుడురాయి బిల్డింగ్, దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం, చాకలిపేట, టిఎస్ఎన్ కాలనీ ప్రాంతాలలో తాగునీరు నిలిపివేయడం జరుగుతుందని కావున జివిఎంసి కమిషనర్ తరపున, మంచినీటి విభాగం తరపున ప్రజలకు కలుగు అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు.

అత్యవసరమైన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయబడుతుందని పర్యవేక్షక ఇంజినీర్ తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ఘనంగా ధుని పూజలు



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ పరిధి పీఎంపాలెం చివరి బస్సు స్టాప్ వద్ద గల షిరిడి సాయి పద్మ సాయి ఆలయంలో 27 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి. చివరి రోజున ధునికి ప్రేత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు అనంతరం సుమారు 1500 మంది భక్తులకు ఆలయ ఆవరణలో అన్నసంతర్పణ నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబా గారి గుడి నందు 365 రోజులు పేదలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని, అలాగే పేదలకు కళ్యాణమండపం నందు అతి తక్కువ రుసుము తీసుకొని కళ్యాణ మండపం ఇవ్వడం జరుగుతుందని రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు, కార్యక్రమానికి సహకరించిన కాలనీ పెద్దలకు, కమిటీ సభ్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచంలో ఎక్కువ ప్రజా దరణ కలిగిన ప్రధాని గా నరేంద్ర మోడీ

**కొత్తవలస మండల బీజేపీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న చొక్కాకుల అప్పారావు**



కొత్తవలస ( విజయభాను న్యూస్ ) : ప్రపంచంలో ఎక్కువ ప్రజా దరణ కలిగిన ప్రధాన మంత్రుల లో ప్రథమ స్థానంలో నిలిచిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టి తొమ్మిది సంవత్సరములు గడిచిన సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గం బిజెపి కోఆర్డినేటర్ సి హెచ్ ఆర్ కే ప్రసాద్ సూచనల మేరకు గురువారం కొత్తవలస మండలం కాటకాపల్లి పంచాయతీలో కొత్తవలస మండల బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు చొక్కాకుల జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మరియు దేశ అభివృద్ధి కోసం నిరంతరము శ్రమిస్తున్న నాయకుడు మన ప్రియతమ ప్రధానమంత్రి మోడీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు తమడపు రాము, యువ మోర్చా అధ్యక్షుడు పోలుపర్తి శివకుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సేనాపతి సునీల్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సిహెచ్ త్రిమూర్తులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు పి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## హిట్ నుంచి సూపర్ హిట్‌కు..

విద్యుత్, నీటిపారుదల, పెట్రోలియం పైపులైన్ విస్తరణ, అనుసంధానత వంటి అంశాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకునే మార్గాలపై చర్చించినట్లు ఇరు నేతలు తెలిపారు. ఈ సందర్భంగా రవాణా, పెట్రోలియం పైపులైన్ విస్తరణ, సమీకృత చెక్‌పోస్టుల అభివృద్ధి, జలవిద్యుత్ తదితర రంగాల్లో ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు. భారత్‌లోని రూపయిడిహా, నేపాల్‌లోని నేపాల్‌గంజ్‌లో సమీకృత చెక్‌పోస్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. బిహార్‌లోని బథ్‌నాహా నుంచి నేపాల్ కస్టమ్ యార్డ్ వరకు ఓ సరకు రవాణా రైలుకు పచ్చజెండా ఊపారు.

'2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లో నేపాల్‌లో పర్యటించా. ఆ సమయంలో ఇరు దేశాల మధ్య సంబంధాల విషయంలో 'హిట్ (హైవేస్, ఐ-వేస్, ట్రాన్స్-వేస్)' ఫార్ములా ఇచ్చా. మా భాగస్వామ్యం 'హిట్' అయిందని చెప్పేందుకు గర్వపడుతున్నా' అని మోదీ అన్నారు. సాంస్కృతిక, మతపర అనుబంధాన్ని మరింత పెంపొందించేందుకుగానూ.. రామాయణ సర్క్యూట్‌కు సంబంధించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. భారత్ అవలంబిస్తోన్న 'పొరుగు దేశానికి తొలి ప్రాధాన్యం' విధానాన్ని ప్రచండ ఈ సందర్భంగా కొనియాడారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆయన బుధవారం భారత్‌కు చేరుకున్నారు

## మలేరియా రహిత సమాజనిర్మాణం మన లక్ష్యం

శ్రీకాకుళం,మే 31: రానున్న వర్షాకాలంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా దోమలు బారిన పడకుండా ఉండేందుకు వీలుగా ప్రత్యేక శ్రద్ధ తీసికోవాలని శ్రీకాకుళం అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంపు కృష్ణమోహన్ చెప్పారు. బుధవారం శ్రీకాకుళం లో జిల్లా మలేరియా కన్సల్టెంట్ ఎల్. శ్రీకాంత్ తో కలిసి మీడియాతో మాట్లాడుతూ. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమలు ద్వారా మలేరియా, పైలేరియా, డెంగ్యూ, మెదడువాపు వ్యాధి, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. మన ఇళ్లు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు నుండి కొంతవరకు కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల సహకారంతో పెద్దఎత్తున మలేరియా మహమ్మారి నిర్మూలనకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మలేరియా మహమ్మారి నుండి శ్రీకాకుళం జిల్లాను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కృష్ణమోహన్ స్పష్టం చేశారు. మలేరియా రహిత జిల్లాగా శ్రీకాకుళం జిల్లాను తయారుచేయుటకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేయునిమిత్తం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వచ్చిన గోడ ప్రతిని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా మలేరియా కన్సల్టెంట్ ఎల్.శ్రీకాంత్ , శ్రీకాకుళం జిల్లా మలేరియా డి.ఎం.ఓ. ఎస్.శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ మీడియా లైజానింగ్ అధికార్లు పైడి వెంకటరమణ, కింజరాపు రవిప్రసాద్, మలేరియా కార్యాలయం సిబ్బంది జి.రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది : జగన్

ఇబ్బంది పడకూడదనే పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ఆర్ రైతు భరోసాతో అన్నదాతలకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని.. ప్రస్తుతం 52,30,939 మంది రైతన్నల ఖాతాల్లోకి నిధులు విడుదల చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం రైతుల్ని మోసం చేసిందని. కానీ మీ బిడ్డ ప్రభుత్వం మొదటి నుంచి రైతులకు అండగా ఉంటోందని ప్రతీ రైతన్నకు రూ.61,500 సాయం అందించామని వివరించారు. మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్నామని, మేనిఫెస్టోలో ప్రకటించిన దాని కంటే ఎక్కువగా రూ.12,500కి బదులుగా ఏడాదికి రూ.13,500 రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నట్లు సీఎం జగన్ వివరించారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రూ. 31 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.

ధాన్యం సేకరణకే రూ. 60 వేల కోట్లు ఖర్చు చేశాం.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 3.09 కోట్ల టన్నుల ధాన్యం సేకరించినట్లు సీఎం జగన్ వివరించారు. ఈ ధాన్యం సేకరణలో ఏ ఒక్క రైతన్నను ఇబ్బంది పెట్టకుండా గ్రామాల్లోనే సేకరణ జరిగేలా చూశామని వివరించారు. ఈ నాలుగేళ్లలో ధాన్య సేకరణపై రూ.60 వేల కోట్లు ఖర్చు చేశామని, రానున్న రోజుల్లో ధాన్యం సేకరణ ఖర్చు రూ. 77 వేల కోట్లకు చేరుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. గతంలో గ్రామ స్థాయిలోని భూ వివాదాలతో రైతున్నలు చితికిపోయే వారని దీనికి పరిష్కారంగా సుమారు వందేళ్ల తర్వాత సమగ్ర భూసర్వే చేపట్టే భారీ కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. సమగ్ర భూసర్వేతో భూవివాదాలను పరిష్కరిస్తూనే చుక్కల భూములపై సర్వ హక్కులను మీ బిడ్డ ప్రభుత్వం రైతులకు ఇచ్చిందని గుర్తు చేశారు. అక్వా రైతులకు రూ. 2,967 కోట్లు సబ్సిడీ అందించామన్నారు. రైతులకు పగటి పూటే 9 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇస్తూనే.. రూ.1,700 కోట్లతో ఫీడర్లను బలోపేతం చేస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. రూ. 1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని, గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ సేవలను తేవడంలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మీ గ్రామానికే తీసుకొచ్చేందకు మీ బిడ్డ ప్రభుత్వం అడుగులు వేస్తోందని సీఎం జగన్ ప్రకటించారు.

చంద్రబాబు పాలనలో ప్రతీ ఏటా కరువే..

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ప్రతి ఏటా కరువేరనని.. మన ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో కరువు లేదు.. వలసలు లేవని సీఎం జగన్ పేర్కొన్నారు. టీడీపీ పాలనలో కనీసం సగం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేవారని సీఎం జగన్ గుర్తు చేశారు. చంద్రబాబు కరువు కవలలుగా ఉన్నారని సీఎం జగన్ విమర్శించారు. గడిచిన నాలుగేళ్లలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించలేదని ఇదే మీ బిడ్డ పరిపాలనకు చంద్రబాబు పాలనకు తేడా అని సీఎం జగన్ వివరించారు. ఇన్‌పుట్ సబ్సిడీ చరిత్రలోనే విప్లవాత్మక మార్పు తీసుకొచ్చామని, ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లోనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి రైతన్నను సంపూర్ణంగా ఆదుకున్నామని ప్రకటించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, ప్రతీ గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని చంద్రబాబుకు కనీసం రైతన్నల కోసం ఏదైనా చేయాలన్న ఆలోచన కూడా అప్పట్లో రాలేదని అసహనం వ్యక్తం చేశారు.

చంద్రబాబు మేనిపెస్టో ఓ బిస్మిల్లాబాత్

చంద్రబాబుకు మేనిపెస్టో ఎలా తయారవుతోందో తెలియదని.. అందుకే కర్ణాటకలోని రెండు పార్టీల మేనిఫెస్టోలు కలిపి బిస్మిల్లా బాత్ వండేశారని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. అన్ని పార్టీల పథకాలు కాపీ కొట్టి మేనిఫెస్టో? తీసుకొచ్చారని విమర్శించారు. మన పథకాలను కాపీ కొట్టేసి పులిహోర కలిపేశారన్నారు. కానీ వైఎస్సార్ సీపీ మేనిపెస్టో తన పాదయాత్రలో ప్రజల కష్టాల నడుమ మేనిఫెస్టో పుట్టిందని పేదవాడి గుండె చప్పుడు నుంచి మన మేనిఫెస్టో పుట్టిందని మన మట్టి నుంచే మన మేనిఫెస్టో పుట్టిందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు మరోసారి మోసపూరిత మేనిఫెస్టోతో వచ్చారని, చంద్రబాబుకు విలువలు, విశ్వసనీయత అసలే లేవని, చంద్రబాబు సత్యం పలకడు, ధర్మానికి కట్టుబడరు, మాట మీద నిలబడరు. చంద్రబాబును చూస్తే మారీచుడు, రావణుడు మాత్రమే గుర్తుకొస్తారంటూ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు.

వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకం కింద రైతులకు లబ్ధి ఇలా..

రైతన్నలకు ఒక్కొక్కరికి ఏటా రూ. 13,500 చొప్పున వరుసగా 4 ఏళ్ళు వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ సాయం సీఎం జగన్ ప్రభుత్వం అందించింది. ఇందులో భాగంగా వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ. 7,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 52,30,939 మంది రైతన్నల ఖాతాల్లో రూ. 3,923.21 కోట్ల రైతు భరోసా సాయాన్ని సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు సీఎం జగన్ బటన్ నొక్కిన వెంటనే రైతు భరోసా సాయం కింద రూ.5,500 రైతన్నల ఖాతాల్లో జమ అయ్యింది. పీఎం కిసాన్ క్రింద రావాల్సిన రూ. 2,000 కూడా ఆ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి.

## సీబీఐ కోర్టులో వైఎస్ భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్!

అనుచరుల ద్వారా ప్రభావితం చేస్తున్నారని.. దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు వైఎస్ భాస్కర్‌రెడ్డి ప్రయత్నించారని తెలిపారు. అలాగే, విచారణకు సహకరించడం లేదన్నారు. అందుకే విచారణకు అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందనే అరెస్టు చేశామని తెలిపారు.

చివరికి, విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైఎస్ భాస్కర్‌రెడ్డి జవాబులు ఇచ్చారని సీబీఐ అధికారులు కోర్టుకు చెప్పారు. వైఎస్ వివేకానందరెడ్డిపై భాస్కర్ రెడ్డి కుటుంబం అసంతృప్తితో ఉందని.. 2017లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి వీరి మధ్య వివాదం ఉందని పేర్కొన్నారు. హత్యాస్థలంలో ఆధారాలు చెరిపేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డిది కీలక పాత్ర అని.. నెల రోజులకు ముందే వివేకా హత్యకు కుట్రపన్నారని తెలిపారు. వైఎస్ భాస్కర్ రెడ్డి ఆదేశాలతోనే హత్యకు కుట్ర జరిగిందని వివరించారు. వివేకా హత్యలో సహ నిందితులకు పెద్ద మొత్తంలో డబ్బు అందిందని చెప్పారు. ఈ కేసులో సీఐ శంకరయ్యను భాస్కర్‌రెడ్డి బెదిరించారని సీబీఐ అధికారులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న విషయం తెలిసిందే.

## ఏపీలో ఈ ఏడాది ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభం

ప్రారంభం అయ్యే 5 మెడికల్ కాలేజీలు నుంచి 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయని మంత్రి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 462 మెడికల్ పీజీ సీట్లు అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వందల క్రితం విశాఖలో తొలి మెడికల్ కాలేజీ ప్రారంభమైంది. వందేళ్ల కాలంలో 11 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే. మేము అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కొక్క మెడికల్ కాలేజీకి 500 కోట్లు ఖర్చు పెడుతున్నాం. వైద్య ఆరోగ్యశాఖ చరిత్రలో ఇది ఒక చరిత్ర" అని మంత్రి రజిని అన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యం. అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టును తీసుకువచ్చాం. సీఎం జగన్ వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి ఇప్పటివరకు వైద్య ఆరోగ్యశాఖలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భర్తీ చేసిన అన్ని ఖాళీలు ఏ ప్రభుత్వం భర్తీ చేయలేదు. వైద్య ఆరోగ్యశాఖలో నాలుగేళ్లలో 49 వేల పోస్టులను భర్తీ చేశాం" అనిమంత్రి విడదల రజిని తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు, మంచినీరు సదుపాయం ఏర్పాటు చేయాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఎస్ డి సి జె.వి.ఎస్.ఎస్.రామ్మోహన్ రావు, ఎస్.వెంకటేశ్వర్లు, డీఎస్ఓ జ.సూర్యప్రకాశరావు, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ ఎ.నరసింహారావు, డిప్యూటీ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జికె ప్రసూన, ఎ.పి.పి.ఎస్.సి సెక్షన్ ఆఫీసర్లు, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 60వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ములగాడ (విజయభాను న్యూస్) : పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 60 వ వార్డులో అశోక్ నగర్ వేపచెట్టు దగ్గర 10 లక్షల వ్యాయంతో( జీవీఎంసీ జనరల్ ఫండ్స్ ) గురువారం సీసీ రోడ్డుకి శంకుస్థాపన 60వ వార్డు కార్పొరేటర్ పివి సురేష్ చేతుల మీదుగా చేయడం జరిగింది. శంకుస్థాపన చేసిన అనంతరం సురేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అలాగే పశ్చిమ నియోజక వర్గం లో 14 వార్డుల్ని ఎంతగానో అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్న పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ వైస్సార్ సీనియర్ నాయకులు నరాల ప్రకాష్, షేక్ అక్బర్, టి లక్ష్మీనారాయణ, బి.కూర్మారావ్, బొద్దాపు గోవిందరాజు, ఆడారి రామకోటి, వరలక్ష్మి, కండెల రాము, పతి రావు, సింహ ప్రసాద్, వడిసెల నాగేంద్ర, సిహెచ్ గోపి, పెయింటర్ రాము, ఉదయ్, తిప్పల సత్యనారాయణ, ఆడారి కృష్ణా అప్పారావు, కేసు బోన శ్రీను, వంజరపు పోతురాజు, వాదర సత్తిబాబు, అగ్రహారపు నాగబాబు, జీవీఎంసీ అధికారులు,అశోక్ నగర్ మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆలయ ధర్మ కర్తలు కలిగొట్ల వారి కుటుంబ సభ్యుల స్వహస్తములతో శ్రీ ఐశ్వర్యలక్ష్మీ వారి సకల యంత్ర సహిత విగ్రహ, శిఖర ప్రతిష్ట , కుంభ ప్రోక్షణ అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరుగు లక్ష్మీ హవనం కార్యక్రమం శ్రీ త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామివారి చేతుల మీదుగా జరుగుననీ ట్రస్టీ సభ్యులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కె.ఎస్.ఎన్ మూర్తి, కె. శ్రీనివాసరావు, కె.వి భానోజి రావు, కె.చంద్రశేఖర్, వి.తాతాజీ, ప్రసాద్ శర్మ, ఆధ్వర్యంలో జరుగగా, ఆలయ అర్చకులు శేషా చార్యులు,మనోజ్, విష్ణు భీమిలి, తగరపువలస ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గమాంబ అమ్మవారి పండుగ

## – భారీ అన్నసమారాధన – విశేష స్పందన





పరవాడ, విజయభాను న్యూస్ : పరవాడ గ్రామంలో శ్రీ దుర్గమాంబ అమ్మ వారి పండుగ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా రాష్ట్ర సి ఇ సి సభ్యులు పైల శ్రీనువాసరావు పాల్గొని ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సిర పురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ పైల అప్పారావు,ఆలయ ధర్మ కర్త పైల పోతినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామా రావు ఎమ్ పిడిఒ హేమ సుందరరావు ఉప సర్పంచ్ బండారు రామారావు వై యస్ ఆర్ సి పి.నాయకులు పైల హరీష్, రెడ్డి శ్రీనువాస రావు ,సిరపురపు రాజేష్, వర్రి హరి, పైల పైడిం నాయుడు, మండల స్థాయి నాయకులు, మపి ాళలు, అధిక సంఖ్యలో భక్తులు తదితరుల పాల్గొన్నారు.

# సంతులిత ఆహారంలో పాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి



గాజువాక (విజయభాను న్యూస్) : పాలలో విటమిన్లు, ఖనిజాలు ముఖ్యంగా కాల్షియం అత్యధికంగా ఉంటాయని, అందువల్ల పాలను మన దైనందిన ఆహారంలో ఖచ్చితంగా తీసుకోవాలని ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందం అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో గురువారం ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీని ప్రపంచ పాల దినోత్సవం( వరల్డ్ మిల్క్ డే) గా జరుపుకుంటారని, ఆరోజు పాల విశిష్టతను గురించి చర్చిస్తారని, పాల ఆవశ్యకత గురించి ప్రచారం చేస్తారని ఆయన అన్నారు. ఎముకల బలానికి , వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి పాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. చిన్నారులు ప్రతిరోజు ఒక గ్లాసు పాలు తప్పనిసరిగా తాగడం అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. సమావేశంలో ప్రముఖ కవి కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడారు.

అనంతరం చిన్నారులంతా నాట్యాన్ని అభ్యసించారు. అనేక సినీ జానపద గేయాలకు నాట్యాన్ని చేశారు.

# ఘనంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం, విజయ భాను న్యూస్ : జీవితం ఉన్నంతవరకు టీడీపీ తో నా ప్రయాణం మని, నా బలం బలహీనత నా సహచర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలేనని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. గంటా నూకరాజు 53వ జన్మదినోత్సవం సందర్బంగా భీమిలి జోన్ 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంటా నూకరాజుకి గజమాల, సాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాకు రాజకీయంగా ఎంతో భవిష్యత్ ను ఇచ్చిందని అన్నారు. పార్టీలో ఉండే ప్రతీ నాయకుడు, కార్యకర్త కూడా నా సొంత కుటుంబ సభ్యులుగా నాతో కలసిపోయి ఉంటారని అన్నారు. నాకు ఇంతవరకు సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు అన్నారు. ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ భీమిలిలో రాజకీయ శక్తి గంటా నూకరాజు అని అన్నారు. భీమిలిలో టి డి పి ఇంత పటిష్టంగా ఉందంటే గంటా యొక్క చరిష్మా అని చెప్పారు. ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు గంటా నూకరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పలనాయుడు, కాసరపు.నాగరాజు కారి అప్పారావు, కాసరపు ఎల్లాజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు,కంచెర్ల కామేష్, అప్పికొండ నూకరాజు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మెంతిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణం మెంతిపేట కాలనీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్ ను లబ్దిదారులకు అందజేశారు. లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అమలపై ఆరాతీశారు. ఈసందర్భంగా ప్రజలుతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అంది స్తున్నారని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందు తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాస రావు, వంజరాపు విజయ్ కుమార్, వెంపల లక్ష్మణరావు, రాజు మాష్టరు, జేసీబీ శ్రీను, శంకరరావు, మున్సిపల్ కమిషినర్ డీటీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుగుదేశం మినీ మేనిఫెస్టో పై ప్రజల్లో విశేష స్పందన : – పల్లా



గాజువాక (విజయభాను న్యూస్) : మహానాడులో చంద్రబాబు ప్రకటించిన తెదేపా మినీ మేనే ఫెస్టో తో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాష్ట్రంలో అన్నీ వర్గాలు ప్రజల నుంచి హర్షతిరేకలు వ్యక్తం అవుతున్నాయని గాజువాక మాజీ శాసనసభ్యులు జిల్లా పార్టీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలొ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడు కు హాజరై విజయవంతం చేసిన గాజువాక నియోజకవర్గ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో …

కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, బొండ జగన్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్, జిల్లా కార్యదర్శి గంతకోరు అప్పారావు,జిల్లా యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పేంటీ రాజు. నియోజకవర్గ యువత అధ్యక్షుడు బలగ. బాలు నాయుడు, యువత నాయకులు అప్పలరాజు, రమేష్, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పి బోనంగి పంచాయతీలో తాసిల్దార్ సాక్షిగా తగాదాలు



పరవాడ, విజయభాను న్యూస్ : పి. బోనంగి పంచాయతీలో జరిగిన గ్రామసభ వర్గ పోరుతో భగ్గుమన్నది. గ్రామంలో రహదారి మరియు కాలువల తగాదాల పరిష్కారము కోరకు స్వయంగా పరవాడ తాసిల్దార్ ప్రకాష్ రావు ఏర్పాటు చేసిన గ్రామసభ అర్ధాంతంగా ముగిసిపోయింది. కాలువ తవ్వడానికి ఆర్ అండ్ బి రోడ్డు లేదు అని చెప్పిన రెవిన్యూ మరియు ఆర్ అండ్ బి సిబ్బంది చెప్పడం జరిగింది అదే రోడ్డు తవ్వి వ్యవసాయం చేసుకునే ప్రయత్నం చేసిన రైతులపై చర్యలు తీసుకోమని పి బోనంగి మాజీ సర్పంచ్ రాయవరపు దేవుడు తాసిల్దారు వారికి వినతి పత్రం అందజేయడం విడ్డూరంగా ఉందని గ్రామ సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ ఎద్దేవా చేశారు.గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడి రాజకీయం చేయడమే కాక రైతులు పై తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రోడ్డుపై నివసించే వారి ఇళ్లల్లో మురుగు నీరు రహదారిపై వదిలేయడంతో గుంతలు ఏర్పడి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నావి. ప్రమాదాల నివారించడం కోసం రోడ్డుకి ఇరువైపుల కాలువల తవ్వుతుంటే సహకరించాల్సింది పోయి అడ్డుపడుతున్నా వారికీ రెవెన్యూ అధికారులు కొమ్ము కాస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీనిపై స్పందనలో కంప్లైంట్ చేయడం జరిగిందని ఈసారైన గ్రామానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని సర్పంచ్ అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు మండల డెవలప్మెంట్ అధికారులు ఈ విషయంపై మేమేమీ చేయలేము. తాసిల్దార్ కార్యాలన్నీ మీరు సంప్రదిస్తే మీకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. మాకు మండల తాసిల్దార్ కార్యాలయంలో కూడా అన్యాయం జరిగిందని. తగిన న్యాయం చేయని యెడల కలెక్టర్ ఆఫీస్ ఎదుట గ్రామ ప్రజలతో ధర్నా కైనా సరే సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ కల్పనా రాజశేఖర్ హెచ్చరించారు.

# చిట్టివలస జ్యూట్ మిల్ రామాలయం లో అన్నదానం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : చిట్టివలస జ్యూట్ మిల్ రామాలయం లో ప్రతి గురువారం సాయబాబా గుడి లో పూజలు జరిపి యదావిధిగా భక్తులకు అన్నదానం కార్యక్రమం గురుస్వామి భార్య ఆకెళ్ళ భానుమతి ,కుమారుడు గణేష్ లు ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంను వైసిపి నాయకులు జీరు వెంకటరెడ్డి ప్రారంభించారు. అనంతరం కుమారుడు గణేష్ మాట్లాడుతూ గురుస్వామి ఉన్నప్పుడు గుడిలోపూజ కార్యక్రమాలు ఎలా జరిపించారో అలాగే జరుగుతాయని భక్తులు అందరు వచ్చి భగవంతుణ్ణి దర్శించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లా రాజేష్,, జీరు భరత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### పొగాకు మానండి

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 48 లక్షల మంది ధూమపానం, ఇతర పొగాకు ఉత్పత్తుల వ్యసనానికి బలైపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. అందులో 16 లక్షల మంది భారతీయులే కావటం ఆందోళన కలిగించే విషయం. డబ్బిచ్చి ప్రాణాంతక వ్యాధుల్ని కొనుక్కోవడమంటే ఇదే. మన దేశంలో ప్రభుత్వ గణాంకాల ప్రకారమే...జనాభాలో 34 శాతం పురుషులు, మూడు శాతం స్త్రీలు ఇప్పటికే...ప్రత్యక్ష, పరోక్ష రూపాలలో ధూమపాన విషపు కోరల్లో చిక్కుకొని ఉన్నారు. వీరికి ఏటా కొత్తగా 3.6 శాతం మంది ప్రజలు తోడవుతున్నారని, ఆధునిక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో పొగాకు వాడకం ఏటా 2.3 శాతం వంతున తగ్గుతుంటే...మన దేశంలో పొగాకు వ్యసనపరులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పొగాకులో, వాటి వివిధ ఉత్పత్తులలో సుమారు నాలుగు వేల విషపదార్థాలు ఉన్నాయని రసాయన విశ్లేషకులు గుర్తించారు. అవి 25 రకాల వ్యాధులకు, ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులకు కారణమవు తున్నాయి. పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న దశాబ్దాలలో ధూమపానంతో సహా పొగాకు ఉత్పత్తులు చేసే చెరుపు అంతా ఇంతా కాదు.

ఇప్పటికే ప్రతి మూడు అకాల మరణాలలో ఒకటి ధూమపానం వల్లే సంభవిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలుపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 90 కోట్ల మంది పురుషులు, 20 కోట్ల మంది స్త్రీలు, మొత్తం 110 కోట్ల మంది ధూమపాన ప్రియులని అంచనా. వీరిలో అభివృద్ధి చెందిన దేశాల పురుషులు 20 కోట్లు, స్త్రీలు 10 కోట్లు. అయితే వీరిలో వర్ధమాన దేశాలకు చెందిన పురుషులు 70 కోట్లు, స్త్రీలు 10 కోట్లు అని ఆరోగ్య సంస్థల గణాంకాలు వివరిస్తున్నాయి. ఎవరికి వారు వ్యక్తిగతంగా ఈ సమస్యను చూసినప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. కానీ ప్రజారోగ్య పరిరక్షణ పరంగా సామాజిక దృక్పథంతో చూసినప్పుడు ఈ సంఖ్యలు ఎవరికైనా ఆందోళన కలిగించక మానవు. నేడు భారత దేశానికి పొంచి ఉన్న అణ్వాయుధాల ముప్పు కన్నా...దేశంలో నిల్వ ఉన్న పొగాకు, వాటి ఉత్పత్తుల వల్ల సంభవించే ముప్పు అధికమని జాతీయ పొగాకు నిర్మూలన సంస్థ మనల్ని హెచ్చరిస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ధూమపానం చేసే వారికే కాక పక్కన ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు కూడా ప్రమాదం వుంది. దీనివల్లనే ధూమపాన ప్రియులున్న కుటుంబంలోని వారు, ఆఫీస్‌లలోని వారు పొగాకు ఉత్పత్తుల వ్యాధులకు గురవుతున్నారు. వీటిలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు. పొగాకు పొగ లోని విష పదార్థాలు పక్కన ఉన్న వారినే కాకుండా పర్యావరణాన్ని కూడా కలుషితం చేస్తున్నాయి. ఫలితంగా పొగ తాగని వారు కూడా పొగాకు పొగకు గురవుతున్నారు.

మరీ ముఖ్యంగా మహిళలు ధూమపానానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి వంటి కొన్ని జిల్లాల్లో మహిళలు చుట్ట తాగటం అది కూడా అడ్డపొగ (చుట్ట కాలే వైపు నోట్లో పెట్టుకొని పీల్చడం) చాలామందికి తెలిసిన విషయమే. ఈ వ్యసనాన్ని మాన్పించే కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ఈ వ్యసన నిర్మూలనకు కృషి చేయాలి. పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ...దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధనం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా "మనకు ఆహారం కావాలి. పొగాకు కాదు" అనే నినాదాన్ని ఇచ్చింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపానాన్ని, పొగాకు ఉత్పత్తులను స్వచ్ఛందంగా బహిష్కరించాలి.

## పక్కాగా గ్రూప్ 1 పరీక్షలు

శ్రీకాకుళం, జిల్లాలో ఈ నెల 3 నుండి 10వ తేదీ వరకు గ్రూప్ 1 పరీక్షలు జరగనున్నాయని, వాటిని పక్కాగా నిర్వహించాలని ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి పి.మురళీకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్ %--% 1 పరీక్షల నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిఆర్ఓ అధ్యక్షతన సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రధాన కేంద్రంలో గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జూన్ 3 నుండి 10 వరకు ( 4వ తేదీ మినహా ) గ్రూప్ %--% 1 పరీక్షలు జరగనున్నాయని, ఈ పరీక్షలకు 353 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు వివరించారు. ప్రతి రోజూ ఉదయం 10.00గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం.వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్ధులను ఉదయం 08.30గం.ల నుండి 09.45గం.ల వరకు మాత్రమే పరీక్షా హాల్లోకి అనుమతించడం జరుగుతుందని చెప్పారు. ఆ తదుపరి ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించబోమని, కావున ఈలోగా అభ్యర్థులు కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేసారు. అందుకు తగిన విధంగా బస్సు సదుపాయాలను కల్పించాలని ఆర్.టి.సి అధికారులను, పరీక్షల సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని అన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్, ట్యాంపరింగ్ కు అవకాశం లేకుండా ఈసారి పరీక్షా కేంద్రంలో సి.సి.టి.వి కెమెరాల నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రతి కదలికను గుర్తించేలా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రం వద్ద తాగునీరు, ఇతర సదుపాయాలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతర వసతులను కల్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ ను , వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తుతో పాటు పరీక్షా హాల్లోకి ఇతరులను అనుతించరాదని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.

# వైసీపీ మేనిఫెస్టో అమలు ఏమైంది

**- రాజమండ్రి మహానాడు తర్వాత వైసిపి నేతల్లో వణుకు పుడుతుంది. - మహిళా సంక్షేమం కోసం మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదు**

**- స్పీకర్ తమ్మినేని మతిభ్రమించి మాట్లాడుతున్నారు - టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత**



విశాఖపట్నం ( విజయభాను న్యూస్ ) : వైసిపి మేనిఫెస్టో ఏమైంది అని తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ప్రశ్నించారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలు రాజమండ్రి మహనాడు కి ముందు ఆ తరవాత గా ఉందని అన్నారు. మొదటి మేనిఫెస్టో విడుదల చేసే సరికి 18 మంది మంత్రులు మాట్లాడుతున్నారు. 98.6 శాతం మేనిఫెస్టో అమలు చేసాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు. నవరత్నాలు అని చెప్పారు. దశలు వారిగా మద్య పాన నిషేధం అన్నారు. ఏక్కడ అమలయింది మద్యపానం ఏ దశలో ఉంది ఇప్పుడు జాబ్ క్యాలెండర్ అన్నారు. ఎక్కడ విడుదల చేసారు45 ఏళ్ల కి పెన్షన్ అన్నారు ఇంటికి ఇంటికి కుళాయి అన్నారు ఎన్ని గృహాలకి కుళాయిలు వేశారు.సీపీఎస్ రద్దు ఎక్కడ చేశారు అని వైసిపి ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్ర విభజన సమయంలో లోటు బడ్జెట్ లో పథకాలు అమలు చేశారు. మంత్రి రోజా డప్పు కనిపించిన ఆగదు స్టేజి కనిపించిన ఆగదు అని ఎద్దేవా చేశారు.

గంజాయి, డ్రగ్స్ లో మొదటి స్థానం లో ఏపీ నిలిచి చేసింది.సంపాదించేవాడికె అప్పు చేసే హక్కు ఉంటుంది అని అన్నారు చంద్రబాబు నాయుడు 18 నుంచి 50 ఏళ్ల లోపు వారికి మహిళలకు మూడు వేల రూపాయలు అందిస్తాను అన్నారు.మూడు సిలెండర్ ఉచితం అందిస్తాను అని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కి మహిళలు కోసం మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. మీ అభివృద్ధి మీద –మా మేనిఫెస్టో మీద చర్చ కు సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధమైతే రండి అని సవాల్ విసిరారు వైసిపి ప్రభుత్వంలో 54 వేలు పూర్తిగా పడిన రైతు ఒక్కరిని చూపగలరా అని సవాల్ విసిరారు.ఒక్క సంతకం తో 1.50 లక్షల రూపాయిలు చంద్రబాబు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. రోజుకు 5వేల రూపాయలు సంపాదించేలా యువతను తీర్చిదిద్దాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారని చెప్పారు. తమ్మినేని సీతారాం స్పీకర్ అని మర్చిపోయి మాట్లాడుతున్నారని అన్నారు. జగన్ కి తొత్తుగా మారిపోయారు. బ్లాక్ కమాండ్ లేకపోతే చంద్రబాబు పోతారని మతిస్థిమితం తప్పిన వాడిలాగా మాట్లాడుతున్నాడని అన్నారు.చంద్రబాబు దగ్గర బ్లాక్ కమాండ్ కాదు 70 లక్షల ఎల్లో కమాండ్స్ ఉన్నారు.

వైసీపీ నేతలు గడప గడపకు వెళ్తుంటే హారతులు పడుతున్నారు అని చెప్తునారు మరి ఎందుకు పెద్ద సంఖ్య లో పోలీసులతో వెళ్తున్నారు అని వ్యంగ్యంగా అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. టిడిపి కూడా సిద్దంగానే ఉందని అన్నారు సమావేశంలో తెలుగు మహిళ నాయకురాలు ఈతలపాక సుజాత పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేయాలి

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర డిమాండ్**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్ర రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర జాత రెండవ రోజు విశాఖపట్నం చేరుకున్న సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు స్వాగతం పలికారు. ఈ జాతకు నాయకత్వం వహిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు జాతాలు మే 31న ప్రారంభమై జూన్ 8 వ తారీకు విజయవాడ చేరుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 123 కార్పొరేషన్ లో మున్సిపాలిటీలు నగర పంచాయతీలలో దాదాపు 40 వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది, పదివేలకు పైగా సిపిఎస్ ఉద్యోగులు వెయ్యి మందికి పైగా క్లాప్ డ్రైవర్లు పనిచేస్తున్నారని తెలిపారు. నగరాలు శుభ్రపరచడం, మంచినీళ్లు విద్యుత్తు అంటే ప్రజలకు సేవలు అందించడంలో మున్సిపల్ కార్మికుల అగ్ర భాగాన ఉన్నారన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఆప్కాస్ విధానాన్ని తీసుకొచ్చి మరింత బానిసలుగా తయారు చేశారని అన్నారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు, హెల్త్ అలవెన్సులు, ఈఎస్ఐ, పీఫ్ సక్రమంగా రావడంలేదన్నారు. క్లాప్ డ్రైవర్లకు 18500 ఇవ్వాలని, ఇంజనీరింగ్, మంచినీటి సరఫరా, పార్కుల్లో పనిచేసే కార్మికులకు సెమీ స్కిల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వెటర్నరీ డిపార్ట్మెంట్ లో పనిచేసే కార్మికులకు, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అల్వాన్సు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానమేత్రం ఇవ్వాలని, పర్మనెంట్ కార్మికులకు మెరుగైన పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 20 తర్వాత రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జాతాకు నాయకత్వం వహిస్తున్న నాయకులను అభినందించారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ జాతాలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతి బసు, నాయకులు టీ నూకరాజు, పి వెంకట్ రెడ్డి, రమణ, కృష్ణారావు, రత్నం, నాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రాజీనామా

**విజయనగరం** విజయ నగరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయరు-1 ఇసరపు రేవతిదేవి (వైకాపా) వ్యక్తిగత కారణాలతో రాజీ నామా చేశారు. ఈ విష యం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఆమె రాజీ నామాను మేయర్ విజయ లక్ష్మి ఆమోదించారు.

**ఒప్పందంప్రకారమేనా?**

నగరపాలక సంస్థలో డిప్యూటీ మేయర్- 2గా శాసనసభ ఉపసభాపతి వీరభద్రస్వామి కుమార్తె కోలగట్ల శ్రావణి ఎన్నికయ్యారు. మొదటి స్థానంలో సామాజిక వర్గం ఆధారంగా ఒకటో డివిజన్ కార్పొరేటర్ ముచ్చు నాగలక్ష్మిని నియమించారు. ఆమె కొన్ని నెలలకే మరణించడంతో 13వ డివిజన్ కార్పొరేటర్ రేవతిదేవి 2021 ఆగస్టు 4న ఎన్నికయ్యారు. ఒప్పందం ప్రకారం ఆమె ఒకటిన్నర ఏడాది తర్వాత రాజీనామా చేయాల్సి ఉంది. ఈ మేరకు మొదట్లోనే వైకాపా నాయకులు ఆదేశాలిచ్చారు. దీంతో ఆమె దిగిపోయారు. ఆ స్థానంలో 7వ డివిజన్ నుంచి పి.మాలతి, ఒకటో డివిజన్ నుంచి ఎం.లయ(నాగలక్ష్మి కుమార్తె) పేర్లు తెరమీదకు వచ్చాయి. ఈ నెల 8న ఎన్నిక నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నుంచి కలెక్టర్‌కు ఆదేశాలొచ్చాయని కమిషనరు శ్రీరాములునాయుడు చెప్పారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు ఎన్నిక జరగనుందని చెప్పారు.



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుని సన్మానించి అనంతరం ఎమ్మెల్యే తో కలిసి 8వ వార్డు పరిధి ఎండాడలో లబ్ధిదారులకు వారికి లభించిన వివిధ పథకాల పత్రాలను అందజేసిన కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి మహిళా జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి.
ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గోపి, ఉమా,జోనల్ మున్సిపల్ కమిషనర్ సచివాలయ సిబ్బంది స్థానిక వైసీపీ శ్రేణులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి మోదీ ఘనత

**బీజేపీ ఎస్సీ మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షుడు సంజీవరావు**



అక్కయ్య పాలెం (విజయభాను న్యూస్) : ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ల సుపరి పాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రచారంలో భాగంగా అక్కయ్యపాలెం లో గురువారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ ఎస్సీ మో ర్చా జిల్లా అధ్యక్షుడు కోడూరి సంజీవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయ వాడలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కార్యాచరణ ప్రనాలిక రూపొందించారు అన్నారు. సేవ, సుపరిపాలన పేరిట నెల రోజుల పాటు పలు కార్యక్రమాలు జరుగుతాయన్నారు.దేశంలో అంతరిక్ష్యం నుంచి వ్యవసాయం వరకు అన్ని రంగాలలో ప్రధాని మోడీ అభివృద్ధి సాదించారని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, రామజన్మ భూమి సమస్య పరిష్కారం, స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా , సర్జికల్ స్ట్రైక్ వంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రపంచంలో ఐదవ స్థానానికి పెంపొందించి విశ్వనేతగా ప్రధాని మోదీ ఎదిగి ఎన్నో విజయాలు సాదించారని అన్నారు. నెల రోజుల పాటు బీజేపి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రధా ని మోదీ సాదించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు మంచా నాగ్ మల్లీశ్వరి,విజయ లక్ష్మి, కే.మధుసూదన రావు, బీ.పోతు రాజు, జీ. రామచంద్ర, జే.శ్రీనివాస్, ఈశ్వర రావు, కళ్యానీ,తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ రాజు పుట్టినరోజు సందర్భంగా రోగులుకు పండ్లు పంపిణీ

### బాస్ (పియస్ అర్)పై అభిమానాన్ని చాటుకున్న పియస్ రాజ్ అర్మీ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల జెడ్పీటీసీ పియస్ రాజు జన్మదినం సందర్భంగా పియస్ రాజ్ అర్మీ సభ్యులు గురు వారము పరవాడ మరియు వాడ చీపురుపల్లి ప్రాదమిక అరోగ్యకేంద్రాల్లో ఉన్న రోగులుకు పండ్లు మరియు స్వీట్స్ పంచిపెట్టారు..ఈ సందర్భంగా పియస్ అర్మీ సభ్యులు పలువురు మాట్లడుతూ జడ్పిటిసి పియస్ రాజు సేవాతాత్పరుడు అని అయన చేసే సేవలే మాకు నిదర్శమనీ పలువురు కొని యాడారు.. అయన ఇటువంటి జన్మదిన వేడుకులు జరిపికోవాలానీ అకాక్షించారు..ఈ కార్య క్రమంలో పియస్ రాజు ఆర్మీ సభ్యులు తథితర్లు పాల్గోన్నారు..

## 7 నుంచి మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాలు ప్రారంభం



ములగాడ (విజయభాను న్యూస్) : కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, కొలిచేవారి కొంగు బంగారం, సంతాన లక్ష్మి, సింధియా మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్స వాలను జూన్ 7 వ తేదీనుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఉత్సవం కమిటీ ఒక ప్రకట నలో తెలిపారు.జూన్ 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి పరిసరా లలో మేళ, తాళాలతో ఉత్సవ చాటింపు వేయిస్తామని, 8వ తేదీ గురువారం సాయంత్రం ఏడు గంటలకు పుట్ట బంగా రం తీయడంతో ఆలయంలో ప్రతిరోజు దూప,దీపం, నైవేద్యాలతో అమ్మవారికి పూజల నిర్వహించేందుకు కమిటీ తీర్మానించిందని పేర్కొన్నారు. జూన్ 15వ తేదీ గురువారం ముగింపు మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. దాతలు, విరాళాల బట్టీ ముగింపు మహోత్సవం నాడు భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ అమ్మవారి ఉత్సవాలకు ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని, అమ్మవారి మొక్కులు తీర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సమస్య విన్నవెంటనే పరిష్కరించిన కార్పొరేటర్ బట్టు

### సూర్యకుమారికి ధన్యవాదములు తెలిపిన స్థానికులు



పరవాడ, విజయభాను న్యూస్ : జివిఎంసి 77వ వార్డు పరిధి చిన్న పాలెంలో స్మశాన వాటిక ప్రహరీ సమస్య గురించి స్దానికులు కార్పోరేటర్ బట్టు సూర్యకుమారి దృష్టికి తీసుకువచ్చారు..సమస్య విన్న వెంటనే సమస్య పై కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి స్పందించి జివిఎంసి జెసిబి తో లెవల్ చేయించారు. సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ కి చిన పాలెం గ్రామం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఆదర్శ హిందీ ప్రేమీ మండలి విద్యార్థుల ఆధ్వర్యంలో గంటా నూకరాజు పుట్టిన రోజు వేడుకలు



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి వ్యవ స్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## నేడు విద్యుత్ అంతరాయం



పరవాడ, విజయభాను న్యూస్ : అనకాపల్లిజిల్లా పరవాడ మండ లంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడుతుందని ఏపి ఈపిడీసిఎల్ పరవాడ సెక్షన్ ఏఇ శేషసాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పరవాడ మరియు వాడచీపురుపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో 33 కెవి విద్యుత్ లైన్లు మెయింట్ నెన్స్ మరియు జంగిల్ క్లియరెన్స్ కారణంగా మండలంలో వాడచీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం, తిక్కవానిపాలెం,దోసూరు పరవాడ, వెన్నెలపాలెం, భరణికం, రావాడ, ఈపి బోనంగి,తానం, గొర్లివానిపాలెం, దేశపాత్రుని పాలెం, పిఎస్ బోనంగి,కలపాక పంచాయతీలు మరియు పరిసర గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయ బడుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈ సందర్భంగా ఈపిడీసిఎల్ ఏఇ కోరుతున్నారు.

## ఆంధ్ర యూనివర్సిటీ ఔట్ గేట్ దగ్గర విశాఖ ఆరువేల నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : విశాఖ ఆరువేల నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ తణుకు రామ సుబ్బారావు స్మృత్యర్థం ఆంధ్ర యూనివర్సిటీ ఔట్ గేట్ దగ్గర చలివేంద్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఎన్ బిఎస్ఎస్ కార్యవర్గం మరియు గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

**జోనల్ కమిషనర్ వర్మ జారీ చేసిన ఆదేశాలు మేరకు మలేరియా వ్యతిరేక అవగాహన కార్యక్రమం భీమిలీ జోనల్ కమిషనర్ బి.రాము ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇన్స్పెక్టర్ ఎస్.సూరిబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు మరియు సచివాలయం సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.**



## శ్రీహరిపురం పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములగాడ (విజయభాను న్యూస్) : ఏపీ ఇ పి డి సి ఎల్ శ్రీహరిపురం విద్యుత్ కార్యాలయం పరిధిలో శ్రీహరిపురం విభాగానికి సంబంధించిన 11కె వి ఫీడర్ నిర్వహణ, మరమత్తులు కారణంగా శుక్రవారం సంబందించిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని దీనిని వినియోగ దారులు గమనించాలని విద్యుత్ కార్యనిర్వాహక అధికారి బి.కె.నాయుడు ఒక ప్రకటన ద్వారా గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 08:00 గంటల నుంచి 13:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11కె వి జనతాకాలనీ జవహర్‌నగర్ ఫీడర్ పరిధిలో ఇందిరా కాలనీ-%×జ××%, జవహర్‌నగర్, బర్మా కాలనీ, జనతా కాలనీ, సెయింట్ ఆన్స్ ఆసుపత్రి ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. 11కేవీ శ్రీహరిపురం పిలకవానిపాలెం ఫీడర్ పరిధిలో గొండేసివాని పాలెం, శ్రీరామనగర్, కుంచమ్మ కాలనీ, ఏదురువానిపాలెం, ఉప్పరకాలనీ,11 కేవీ శ్రీహరిపురం అలుఫ్లోరైడ్ ఫీడర్ పరిధిలో శ్రీనివాసనగర్, కుంచమ్మకాలనీ, దుర్గా బార్ డౌన్, గుల్లపాలెం, ధోబీ ఖానా,కోడిపందలబిబ్బ, 11కె వీ శ్రీహరిపురం ములగడ ఫీడర్ పరిధిలో ములగడ గ్రామం, ఎస్సీ కాలనీ, ఎక్స్‌సర్వీస్ మెన్‌కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కార్యనిర్వహక ఇంజినీర్ బి కె నాయుడు తెలిపారు.

ప్రజలు గమనించాలని విద్యుత్ విభాగం సిబ్బందికి సహకరించాలని ప్రకటన ద్వారా కోరారు.

## 62వ వార్డ్‌లో మలేరియా నివారణ మాసోత్సవాలు ప్రారంభం




ములగాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ జోన్ 5 పరిధి మల్కా పురం ఏరియా 62వ వార్డు త్రినాధ పురంలో గురువారం జిల్లా మలేరియా విభాగం, జీవీఎంసీ మలేరియా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మలే రియా నివారణ మాసోత్స వాలను (జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం) వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత నిస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రతీ వార్డుకి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి అందులో ఆధునిక టెక్నాలజీలతో కూడిన పరికరాలతో అమర్చి తద్వారా ప్రజలకు అతి చేరువలో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వ మన్నారు. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల నివారణకు అటు జిల్లా ఆరోగ్యశాఖ, ఇటు జీవీఎంసీ మలేరియా విభాగం అహర్నిశలు కృషి చేస్తున్నారని,అయితే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఇంటిలోపల, పరిసరాలలోను నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వ్యర్థాలను కూడా ఎక్కడపడితే అక్కడ వేయడం వలన వర్షపు నీరు ఆ వ్యర్థాలలో పడి నిల్వ ఉండడం వలన కూడా సీజనల్ వ్యాధికారక దోమలు ఉత్పత్తి చెందే అవకాశం ఉందన్నారు. మలేరియా సిబ్బందికి ప్రజలు తగిన సహకారం అందించి సీజనల్ వ్యాధుల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలు ఈ నెల 30వ తేదీ వరకూ జరుగనున్నా యన్నారు. జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు బయాల్జిస్ట్ చక్రవర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ అవగాహణ ర్యాలీలో జిల్లా మలేరియా నోడల్ అధికారి నాగశ్రీను, మల్కాపురం ఏరియా మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ నవరత్నం, హెల్త్ అసిస్టెంట్లు రోమాల వేణుబాబు, రాజ్ కుమార్, హెల్త్ సెక్రటరీ రమ్య తదితరులతో పాటు మలేరియా సూపర్ వైజర్లు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు చీరలు పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్ ): పెదగంట్యాడ మండలం ముసలినాయుడు పాలెంలో మండల అధ్యక్షులు కిలాని ముసలయ్య ఆద్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన పూర్తి అయిన సందర్బంగ పేదలకు చీరలు నిత్యవసర సరకులను పంపిణీ చేసారు. ఈ సందర్బంగ నరసింగరావు మాట్లాడుతూ ప్రదాని మోదీ తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసే విదంగా గాజువాక నియోజకవర్గంలో గల ఇరవై వార్డుల్లో నెల రోజుల పాటు ప్రచార రథం కరపత్రాల ద్వారా అందరికీ తెలుయజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోన.చినఅప్పారావు,ములకలపల్లి ప్రకాష్,డాక్టర్ శ్రీనివాసరావు,ఫ్లీడర్ కరణం.కళావతి,గూటూరు శంకరరావు, దీపక్, వంశీ, లక్ష్మీ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారాని కై రాష్ట్రవ్యాప్త పోరాటాం




రాజాంలో సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

రాజాం (విజయభాను న్యూస్) : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారాని కై రాష్ట్రవ్యాప్త పోరాటానికి సిద్ధం కావాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ,ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రచార జాత రాజాం చేరుకున్న సందర్భంగా గురువారం కార్మికులతో మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రతిపక్ష నేత హోదాలో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్లుగా అమలు చేయలేదని, అనేక రూపాల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏ ఒక్క సమస్యను పరిష్కారం చేసిన పరిస్థితి లేదని అన్నారు. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికు లకు 010 పద్దు క్రింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టైంస్కేల్ వర్తింపచెయ్యాలని. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పట్టుబట్టారు. మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్, అనెస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వెల్లడించారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. పట్టణాల విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు. రక్షణ, భద్రతా సౌకర్యాలు పనిముట్లు సకాలంలో అందించాలి. మస్టర్ పాయింట్లు, వార్డు కార్యా లయాల వద్ద మంచినీరు, మరుగదొడ్ల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు రాజేష్ గిరి, కనకరాజు, చిన్న బాబు, దొరబాబు,హరి ,శారద ,ప్రసన్న ,వెంకట్,శంకర్రావుమొదలగువారు పాల్గొన్నారు.

# భక్తుల భద్రత కోసం అలిపిరిలో వాహనాల ఫిట్ నెస్ తనిఖీ

## - డిసెంబరులో చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జూన్ నెలాఖరుకు శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్ పూర్తి

## - టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి






తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : తిరుమల ఘాట్ రోడ్ లో ఇటీవల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో అలిపిరి చెక్ పోస్ట్ వద్ద వాహనాల ఫిట్నెస్ ను తనిఖీ చేసి కొండకు అనుమతించాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు. అలిపిరి చెక్ పోస్టు తోపాటు శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణాలు, శ్రీనివాస సేతు నిర్మాణ పనులను గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ భక్తుల భద్రత దృష్ట్యా టీటీడీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. తిరుమల కు వచ్చే ప్రతి వాహనాన్ని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయడానికి అధునాతన యంత్ర పరికరాలు ఏర్పాటుచేసే అంశంపై నివేదిక అందించాలని సివీఎస్వో ను ఆదేశించామన్నారు. అలిపిరి చెక్ పోస్టు లో వాహనాల తనిఖీ లో ఆలస్యం జరిగి భక్తులు అసహనానికి గురి కాకుండా ఉండడం కోసం వాహనాల తనిఖీ క్యూ లైన్ల సంఖ్యను పెంచనున్నట్లు ఆయన చెప్పారు. చెక్ పోస్టు లో విజిలెన్స్ సిబ్బంది బాగా తనిఖీలు చేస్తున్నారని, తిరుమలకు వాటర్ బాటిల్లు తీసుకుని వెళ్లకుండా మరింత పటిష్టంగా తనిఖీలు చేయాలని సూచించారు. చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గత ఏడాది డిసెంబర్ లో పనులు ప్రారంభించారని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి భవనాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది చివర్లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆస్పత్రి ప్రారంభిస్తామని చెప్పారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు, తిరుపతి వాసుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం శ్రీనివాస సేతు నిర్మాణానికి టీటీడీ 65 శాతం నిధులు అందిస్తోందన్నారు. గత ఏడాది డిసెంబర్ కు ఫ్లైఓవర్ మొత్తం పూర్తికావాల్సి ఉన్నా, సాంకేతిక కారణాలవల్ల ఆలస్యమైందని చెప్పారు. జూన్ చివరి నాటికి పనులు పూర్తి చేసి జులైలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అంతకు ముందు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి గాలి గోపురం వద్ద ఉన్న దివ్య దర్శనం టోకెన్ల స్కానింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. భక్తుల కోసం గ్లోబల్ ఆసుపత్రి నిర్వహిస్తున్న వైద్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సివి ఎస్వో హరి కిషోర్, మున్సిపల్ కమిషనర్ హరిత, టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ ఈ మోహన్, టీటీడీ ఐటి జి ఎం సందీప్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ నగరానికి సబ్బం హరి చేసిన సేవలు మరువలేనివి

## ఘనంగా మాజీ మేయర్, మాజీ ఎంపీ దివంగత సబ్బంహరి 71వ జయంతి వేడుకలు



మురళీ నగర్ (విజయభాను న్యూస్) : విశాఖ మహానగరానికి మేయర్ హోదాలో దివంగత సబ్బం హరి చేసిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. దివంగత మాజీ మేయర్, మాజీ ఎంపీ సబ్బం హరి 71 వ జయంతి సందర్భంగా, జ్ఞానాపురం మదర్ తెరిసా హోమ్ నిర్మల హృదయ భవన్ లో ఆయన కుమారుడు సబ్బం వెంకట్ ఆశ్రమంలోని వృద్ధులకు అల్పాహారన్ని అందజేశారు. అనంతరం భీమిలిలో గల సద్గురు సేవా ఆశ్రమం లో వృద్ధులకు మధ్యాహ్నం భోజనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్బం హరి తనయుడు సబ్బం వెంకట్ మాట్లాడుతూ దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో అనకాపల్లి ఎంపీ గాను సబ్బం హరి రూరల్ ప్రాంతానికి విశేష సేవలు అందించారన్నారు. నగరంలోని ఎన్నో సమస్యలను శాంతి యుతంగా పరిష్కరించి ఎంతోమంది అభాగ్యులకు చేదోడు వాదోడుగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిరికి రవి, పూజారి ఉదయ్ కుమార్, కె. సత్యనారాయణ, కందుల రాజ శేఖర్ రాజాన ప్రసాద,నటరాజ్ మరియు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# మరిడమ్మతల్లి దేవాలయ పునః ప్రతిష్ఠ

**విజయనగరం, :** విజయనగరం గుత్తివీధిలో కొలువైన మరిడమ్మ తల్లి దేవాలయం పునఃప్రతిష్ట మహోత్సవంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ సాంప్రదాయానుసారం విక్రమ్ కి స్వాగతం పలికి వేధపండితులు రామాయణం సత్యనారాయణ శర్మ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ అమ్మవారు ఆల యాలు, జాతరలు, పండుగలు మన సంస్కృతి సాంప్ర దాయా లను తెలియజేస్తాయని అన్నారు. గుత్తివీధి మరిడమ్మ ఆలయంతో తమ కుటుంబానికి ఏన్నో ఏళ్ల అనుబంధం ఉందనని గుర్తు చేశారు. ఆలయ పునః నిర్మాణం, ప్రతిష్ఠామహోత్సవంలో తాము భాగస్వామి కావడం ఆనందదాయకం అన్నారు. కరోనా కాలంలో అమ్మవారి పూజలు, జాతర జరిపించడానికి ఇబ్బందులు ఎదురైనా, ఆలయాన్ని పునః నిర్మించి పండుగ జరిపించడానికి నిర్వ హణ కమిటీ ప్రతినిధులు చేసిన కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గొడ్డు చిన్నరావు, మైచర్ల అప్పారావు, కుప్ప పైడిరాజు,రాగిణి ఆది, రాగిణి గౌరీ, రాగిణి రాము, పి.బాబురావు, గొడ్డు రమణ, గొడ్డు సాయి, స్థానిక యువత, మహిళలు, వైకాపా నాయకులు ఎర్నింటి నరసింగరావు, ముని లక్ష్మణరావు, సంపత్ రాజు, కోసూరు వెంకట్రావు, తాలాడ పైడిరాజు, కనకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జడ్పీటీసికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అలమండ



పరవాడ, విజయభాను న్యూస్ : అనకాపల్లి జిల్లా పరవాడ మండల జడ్పీటీసి,జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు పియస్ రాజు పుట్టినరోజు సందర్భంగా పెదముసిడివాడ వైకాపా నాయకుడు,ఉప సర్పంచి అలమండ నారాయణరావు(నరేష్) తన అభిమాన నాయకుడైన జడ్పీటీసికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ మేరకు నరేష్ గురువారం తానం గ్రామంలో జడ్పీటీసి నివాసానికి తన అనుచర గణంతో వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంలో నూరేళ్లు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుని, భవిష్యత్ రాజకీయాల్లో మరింత ఉన్నత పదవిలో తన అభిమాన నాయకుడు కొనసాగాలని నరేష్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో...

నరేష్తో పాటు వైకాపా నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపుల నిందితుణ్ణి కాపాడుతున్నది మోడీనే




**కాకినాడ,** మహిళా మల్లయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిడ్జిభూషణ్ చరణ్ సింఘ్ తక్షణం అరెస్టు చేయాలని, సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని, నిరసన తెలియజేసే రాజ్యాంగ హక్కుని కాపాడాలని, కోరుతూ కేంద్ర కార్మికసంఘాల ఆధ్వర్యంలో ఇంద్ర పాలెం లాకుల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎన్.టి.యు.సి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరి రాజు, టిఎన్టియుసి నాయకులు రాజారావు మాట్లాడుతూ 50 రోజులుగా ఢిల్లీ నడిబొడ్డున మాపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిడ్జి భూషణ్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మహిళ మల్లయోధులు పోరాడుతున్నారని, 38 కేసుల్లో హత్య, కిడ్నాప్, అత్యాచారం వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ని ఆర్ఎస్ఎస్, బిజెపి, మోడీ ప్రభుత్వం కాపాడుతూ దేశానికి ప్రతిష్ట తెచ్చిన మహిళా రెజ్లర్లకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కి అధ్యక్షుడిగా ఉన్న బిజెపి ఎంపీ తన కుటుంబ పరివారాన్ని మొత్తం రెజ్లింగ్ ఫెడరేషన్ లో ఉన్నత స్థానాల్లో నియ మించి తన కనుసన్నల్లో రెజ్లింగ్ ఫెడరేషన్ నడిచేలా ఏర్పాటులు చేసుకున్నాడని విమర్శించారు. ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య పోరాడుతున్న మల్లయోధులకు మద్దతు తెలియజేస్తూ తక్షణం రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకి ఎన్నికలు తక్షణం నిర్వహిం చని పక్షంలో ప్రపంచ పోటీల నుండి బహిష్కరిస్తామని హెచ్చరిక చేయడాన్ని గుర్తుచేశారు.

# వైఎస్ఆర్ రైతు భరోసా - పి.ఎమ్.కిసాన్ పథకానికి నిధులు విడుదల



శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్.రైతుభరోసా పి.ఎం.కిసాన్ పథకం కింద రాష్ట్రంలోని రైతులు, కౌలు రైతులు, అటవీ భూముల సాగుదారులకు ఇస్తున్న ఐదవ ఏడాది 2023-24 మొదటి విడత ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ నుండి మీటనొక్కి నిదులు విడుదల చేసినట్లు రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు ధర్మాన ప్రసాద రావు పేర్కొన్నారు. జిల్లాలో బాపూజీ కళామందిర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధ్యక్షత వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి, వై.ఎస్.ఆర్ చిత్రపఠానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి తమ్మినేని సీతారామ్, రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాద రావు మాట్లాడుతూ జిల్లాలో 3,15,544 మంది రైతులు, కౌలు రైతులు, అటవీభూముల సాగుదారులకు 2023 - 24 సంవత్సరానికి మొదటి విడత సహాయం కింద రూ.236.66 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమచేయడం జరిగిందని ఆయన తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నమ్మిన ముఖ్య మంత్రి రైతు వేసే ప్రతి అడుగుకి అండగా ఉంటూ రైతు ఆర్థికంగా అభివృధి చెందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతుకు రైతు భరోసా కేంద్రాలు రైతు కార్యాలయాలుగా రూపు దిద్దుకున్నాయన్నారు. రైతులు చేస్తున్న సాగుకు అత్యాధునిక పరికరాలతో సాగు చేయడం ద్వారా పండించడం సులభతరం, దిగుబడి ఎక్కువ రావడానికి అవకాశం ఉందన్నారు. శాస్త్రజ్ఞులు అందిస్తున్న సలహాలు సూచనలు పాటిస్తే మంచి లాభాలు పొందవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ఖరీఫ్ పనులు ప్రారంభించక ముందే రైతుల ఖాతాలో జమచేయడం మంచి శుభ పరిణామం అన్నారు. 2023-24 సంవత్సరం మొదటి విడతలో 3,15,544 మంది రైతులకు 236.658 కోట్లు రైతుల వ్యక్తిగత ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే జిల్లాలో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన రైతులు 251 మందికి ఇన్పుట్ సబ్సిడీ ప్రభుత్వం రూ.6.54 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. పాతపట్నం శాసన సభ్యురాలు రెడ్డి శాంతి మాట్లాడుతూ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు 14 నెలలు పాదయాత్రలో రైతులు పడుతున్న అవస్థలని గుర్తించి, నేను ఉన్నాను మీకు అండగా అని రైతులకు ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి అర్హులైన లబ్దిదారులకు పదకాలు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికె దక్కిందన్నారు. పాతపట్నం నియోజకవర్గం 42,059 మంది రైతులకు రూ. 3154.425 లక్షలు రైతు భరోసా అందజేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా పత్తికొండలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని అందరూ లైవ్లో తిలకించారు. అనంతరం రైతులకు నమూనా చెక్కును అందజేశారు. అలాగే వ్యవసాయ అనుబంధ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ ను తిలకించారు.

# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!

మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.




8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.




# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణ ములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కొనే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్సన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# విశాఖ పోర్టుకు రెండు సరికొత్త రికార్డులు

## – సిబ్బందిని అభినందించిన చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : గత రికార్డులను తిరగరాస్తు విశాఖపట్నం పోర్టు అథారిటీ మే 2023లో రెండు సరికొత్త రికార్డులను నెలకొల్పింది. కంటైనర్ టెర్మినల్ లో ఒకే నెలలో అత్యధిక కంటైనర్లను హ్యాండిల్ చేసిన ఘనతను సాధించింది. విశాఖపట్నం పోర్టు అథారిటీ పరిధిలో బీవోటి/ పిపిపి ఆపరేటర్ గా ఉన్న విశాఖ కంటైనర్ టెర్మినల్ లో మే నెలలో అత్యధికంగా 61468 టి యు ఈ (TUEs) ల కంటైనర్లను హ్యాండిల్ చేసింది. మార్చి 2023లో హ్యాండిల్ చేసిన 56578 టియూఈ ల కంటైనర్ల హ్యాండ్లింగ్ మాత్రమే ఇప్పటివరకు రికార్డుగా ఉంది. విశాఖ కంటైనర్ టెర్మినల్ పొడవు 390 మీ , వెడల్పు 42 మీ గా 16 మీ డ్రాఫ్ట్ ను కలిగి ఉంది. మే 2023లో 49 కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేయడం ద్వారా విశాఖ కంటైనర్ టెర్మినల్ మరో మైలురాయిని అధిగమించింది. ఒకే నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డును తిరగరాసింది. ఏప్రిల్ 2023లో విశాఖ కంటైనర్ టెర్మినల్ లో 42 కంటైనర్ షిప్పులను హ్యాండిల్ చేసింది. ఇప్పటివరకు ఇదే ఒక నెలలో అత్యధిక కంటైనర్ నౌకలను హ్యాండిల్ చేసిన రికార్డుగా ఉంది. విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను సాధించటం పట్ల పోర్టు అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు పోర్టు సిబ్బందిని మరియు టెర్మినల్ ఆపరేటర్ ను ప్రశంసించారు. పోర్టు సిబ్బంది కలిసికట్టుగా పనిచేయటం ద్వారా మరిన్ని కొత్త రికార్డులను తిరగ రాయవచ్చని పోర్టు చైర్మన్ ఈ సందర్భంగా ఉద్యోగులకు సూచించారు.

# భాజపా అధిష్ఠానంతో పవన్ చర్చలు జరిపారు




విజయవాడ, (విజయభాను న్యూస్) : ఈ తొమ్మిదేళ్లలో నవభారత్ ఆవిష్కృతమైందని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలిసి మోదీ పాలనపై కరపత్రాలను విజయవాడలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ "ఏపీ విభజన చట్టంలోని అనేక అంశాలను మోదీ అమలు చేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్, విద్యా సంస్థలు, జాతీయ రహదారులు ఇచ్చారు. రాష్ట్రంలో అసమర్థ పాలన వల్ల పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా ఇవ్వట్లేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా సీఎం జగన్ నాశనం చేశారు. మోదీ నిధులిచ్చినా 3 రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రగతిని ఆపేశారు. పొత్తులపై మా పార్టీ అధిష్ఠానంతో పవన్ కల్యాణ్ చర్చలు జరిపారు.

భాజపా–జనసేన పార్టీలు పొత్తుతోనే ముందుకు సాగుతున్నాయి. అధిష్ఠానం ఏం చెబితే మేం అలాగే ముందుకెళ్తాం. ఈశాన్య రాష్ట్రాలతో పోల్చితే ఏపీకి కేంద్రం ఎక్కువ సాయం చేసింది. ఈ విషయంపై ఎవరు చర్చకు వచ్చిన నేను సిద్ధంగా ఉన్నా" అని సుజనా చౌదరి అన్నారు.

# అన్నదాతకు అండగా వైయస్సార్ రైతు భరోసా

## వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా వైఎస్సార్

## జిల్లాలో 27955 మంది రైతులకు రూ.20.97 కోట్లు లబ్ది

## – జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ. 7,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 52,30,939 మంది రైతన్నలకు రూ3,923.21 కోట్ల రైతుభరోసా– పిఎం కిసాన్ సాయం చేసే కార్యక్రమాన్ని గురువారం ఉదయం ముఖ్యమంత్రి కర్నూల్ జిల్లా, పత్తికొండ గ్రామంలో లాంచనంగా ప్రారంభించగా విశాఖ జిల్లాలో భీమిలి నియోజకవర్గం , పద్మనాభం మండలం , పాండ్రంగి గ్రామంలో జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా వైఎస్సార్ రైతు భరోసా –పిఎం కిసాన్ నిధులు సకాలంలో రైతులకు అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడతగా ఈరోజు విశాఖ జిల్లాలో 27,955 మంది రైతు కుటుంబాలకు రైతు భరోసా– పిఎం కిసాన్ పథకం కింద మొత్తం రూ.20.97 కోట్లు లబ్ది కలుగుతుందని పేర్కొన్నారు. మార్చి – ఏప్రిల్ 2023 అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ కింద 125 మంది రైతులకు రూ.3.26 లక్షలు రాయితీ విడుదల జరిగినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా రైతు భరోసా నిధులు అందనట్లయితే స్థానిక గ్రామ సచివాలయంలో సంప్రదించాలని అన్నారు. పాండ్రంగి లో పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి కొరకు త్వరలోనే టెండర్ పనులు చేపడతామన్నారు. అల్లూరి సీతారామరాజు మ్యూజియం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. రైతులకు చెప్పిన సమయానికంటే ముందుగానే రైతు ఖాతాలలో డబ్బు జమ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్లను ఇంటింటికీ పంపించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చాలా వేగంగా, సులభంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎటువంటి లంచాలు లేకుండా కుల, మత ,వర్గాలకు అతీతంగా పారదర్శకంగా పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఇంకా అందవలసిన పథకాలను గురించి తెలుసుకుంటున్నామని అన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా బటన్ నొక్కి ముఖ్యమంత్రి నేరుగా నిధులను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తున్నారని తెలిపారు.

గతంలో ఈనం భూములు గల గ్రామాల్లో రైతులకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరలేదని, కానీ ముఖ్యమంత్రి రైతులు పట్ల ప్రేమతో ఈనం భూమి రైతులకు కూడా రైతు భరోసా నిధులు అందిస్తున్నారని వివరించారు. పంట గిట్టుబాటు ధర, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు , నాడు – నేడు స్కూల్ భవనాలు, పెన్షన్స్ , వైయస్సార్ హెల్త్ క్లినిక్స్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం అనంతరం జిల్లాలో లబ్ధి పొందిన 27955 మంది రైతులకు రూ.20.97 కోట్ల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు , స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ డా ఎ మల్లికార్జున రైతులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, పాండ్రంగి సర్పంచ్ ఝూన్సీ , ఎంపిపి రాంబాబు , మండల వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది , అధిక సంఖ్యలో తరలి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

# విశాఖకు అభివృద్ధిలో ప్రపంచ స్థాయి గుర్తింపు

## – నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



గాజువాక (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెస్తారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె గాజువాక జోన్ పరిధిలోని 79, 87, 88 వార్డుల పరిధిలోని అగనంపూడి, వడ్లపూడిలోని సిద్ధార్థనగర్, యాదవ్ జగ్గరాజుపేట తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు సుమారు రూ.112.08 లక్షలతో స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఆయా వార్డుల కార్పొరేటర్లు రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్నాథం, మొల్లి ముత్యాల నాయుడులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని, ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు విశాఖ నగరంలో చేపట్టడం జరిగిందని, అదే విధంగా 79వ వార్డులో రూ.48.80 లక్షల వ్యయంతో బర్నింగ్ ప్లాట్ ఫామ్, 87వ వార్డ్ లోని రూ.19.98 లక్షల వ్యయంతో సీ సీ రోడ్డు, బరియల్ గ్రౌండ్, ప్రహరీ గోడ నిర్మాణం కొరకు, 88వ వార్డులో రూ.43.30 లక్షల వ్యయంతో స్మశాన వాటికలో బర్నింగ్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. విశాఖ నగరాన్ని ఒక మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు శాసనసభ్యులు, కార్పొరేటర్లు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జగనన్న ముందున్నారని కొనియాడారు. ఎంతోమంది అక్కా చెల్లెలను అక్కున చేర్చుకుని వారిని ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక నాయకులు ఆయా గ్రామ ప్రజల సమస్యలను, వినతపత్రాన్ని స్థానిక శాసనసభ్యుల ద్వారా మేయర్ కి అందజేశారు.

ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ సింహాచలం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఉప కార్య నిర్వహక ఇంజనీర్ అప్పారావు, మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, వివిధ వార్డ్ వైసిపి ఇంచార్జ్ లు మహాలక్ష్మి నాయుడు, ఆప్పికొండ మహాలక్ష్మి నాయుడు, కోమట శ్రీను, ప్రసాద్, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధోని మోకాలి శస్త్రచికిత్స విజయవంతం..

ముంబయి: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ఎడమ మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. ఇటీవల జరిగిన ఐపీఎల్ సీజన్‌లో మహీ మోకాలి సమస్యతో బాధపడ్డ విషయం తెలిసిందే. కప్ గెలిచిన 48 గంటల్లోనే శస్త్రచికిత్స కోసం అహ్మదాబాద్ నుంచి ముంబయికి వెళ్లాడు. గురువారం బీసీసీఐ మెడికల్ ప్యానెల్‌లో సభ్యుడైన డాక్టర్ దిన్‌షా పార్దివాలా నేతృత్వంలోని వైద్యుల బృందం ముంబయిలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో ధోని మోకాలికి శస్త్రచికిత్స నిర్వహించింది. డాక్టర్ దిన్‌షా గతంలో రిషబ్ పంత్, నీరజ్ చోప్రాలకు ఆపరేషన్లు చేశారు. "ముంబయిలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో ధోని మోకాలికి శస్త్రచికిత్స విజయవంతంగా ముగిసింది. ప్రస్తుతం ఆయన బానే ఉన్నారు. రెండ్రోజుల్లో ఆయన్ను ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయొచ్చు. తర్వాత కొంత కాలంపాటు ధోని విశ్రాంతి తీసుకుంటారు. మరో ఐపీఎల్‌కు సన్నద్ధమయ్యేందుకు ఇప్పుడు ధోనికి మరింత సమయం దొరుకుతుంది" అని సీఎస్‌కే సీఈవో విశ్వనాథన్ తెలిపారు. ఈ ఐపీఎల్‌లో మోకాలి గాయంతో ధోని ఎంతో ఇబ్బంది పడ్డాడు. ఒకానొక సందర్భంలో తనను వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తించ వద్దని సహచర బ్యాటర్లను కోరాడు. మరోవైపు ధోనీ ఈ సీజన్‌తోనే ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించేస్తాడేమో అన్న చర్చ కూడా జరిగింది. కానీ చెన్నైకి అయిదో ట్రోఫీ అందించిన అనంతరం ధోని మాట్లాడుతూ.. కష్టమైనప్పటికీ అభిమానుల కోసం ఇంకో సీజన్ ఆడేందుకు ప్రయత్నిస్తానని అన్నాడు.



# డైలీ యువర్ సిపి కి ఎనిమిది ఫిర్యాదులు

## – తక్షణమే ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టిన సిపి త్రివిక్రమ వర్మ





విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్) : నగర పోలీస్ కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ (ఐపిఎస్) డయల్ యువర్ సి.పి కార్యక్రమాన్ని గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రతి నెల 01 మరియు 15వ తేదీలలో ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో స్వయానా నగర పోలీసు కమిషనర్ నంబర్ 0891-2523408 అందుబాటులో ఉంటుంది. ఈ నాడు 08 మంది కాలర్స్ తో ఫోన్ మాట్లాడి, తమ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి,సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడ

మైనది. కాలర్స్ ఇచ్చిన ఫిర్యాధులలో భూ వివాదాలు,భార్య భర్తల గొడవలు, సివిల్ కేసులు, వ్యాపారం కోసం నగదు ఇచ్చి మోసపోయిన వారు, నగర ట్రాఫిక్ సమస్యలు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. డయల్ యువర్ సి.పి కార్యక్రమానికి ఈ 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా మీ సమస్యలను నగర పోలీస్ కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ (ఐపీఎస్) కి తెలియజేయవచ్చు. అదేవిధంగా సిపి కి వాట్సాప్ ద్వారా ఫొటోస్, వీడియోస్ తో కూడిన ఫిర్యాధులు 9493336633 నంబరుకు ఇవ్వవచ్చు, అలాగే ప్రతీ సోమవారం జరిగే స్పందన కార్యక్రమం ద్వారా కూడా ప్రజలు పోలీస్ కమిషనర్ గారికి ఫిర్యాదులు ఇవ్వవచ్చు అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి.విద్యాసాగర్ నాయుడు( డి.సి.పి–01, ఎల్ & ఓ), కె. ఆనంద్ రెడ్డి (డి.సి.పి–02, ఎల్ & ఓ), జీ. నాగన్న ( డి.సి.పి, క్రైమ్స్) డి.గంగాధరం (ఏ.డి.సి.పి, క్రైమ్స్ ), ఈ.నాగేంద్రుడు (ఏ.డి.సి.పి, ఎస్.బి), షేక్. అరిఫుల్ల (ఏ.డి.సి.పి ట్రాఫిక్) తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com